ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు

సుభాష్‌నగర్, మే 16: ఆలయ మాన్యాలను పరిరక్షించాలని, ఆలయ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కేసు నమోదు చేస్తామని జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ సుప్రియ హెచ్చరించారు. జిల్లా శాఖ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. భూములను జీపీఎస్ ద్వారా ఫొటోలు తీయించి వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సెక్షన్ 43 ప్రకారం ఆయా ఆలయాలను రిజిస్ట్రేషన్, పబ్లికేషన్ చేయించుకోవాలని సూచించారు. ధూపదీప నైవేద్య పథకం ద్వారా ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులు గుర్తింపు కార్డులను ధరించాలని తెలిపారు. సమావేశంలో పరిశీలకురాలు కమల, పలు ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై దృష్టి సారించాలి

డిచ్‌పల్లి, మే 16 : గ్రామాల్లో పేరుకుపోయిన పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని ఎంపీవో గడ్డం శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి ఉదయం ఇంటింటికీ వెళ్లి ఇంటి, నీటి కుళాయి పన్ను వసూలు చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడడంతో పాటు పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అందజేత

బాధితులకు సెల్‌ఫోన్లను అందజేస్తున్న ఎస్సై

వినాయక నగర్, మే 16: నిజామాబాద్ మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు వేర్వేరు ప్రాంతాల్లో తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా..సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని గుర్తించారు. ఈ మేరకు బాధితులకు ఎస్సై ప్రవీణ్‌కుమార్ గురువారం వాటిని అందజేశారు. ఎస్సై, సిబ్బందికి బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలి

ధర్పల్లి, మే 16 : వర్షాకాలంలో గ్రామాల్లో నాటేందుకు నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీవో బాలకృష్ణ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఉపాధిహామీ పనుల కూలీల సంఖ్యను పెంచాలన్నారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి పనులను ప్రతిఒక్క కూలీ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో ఏపీవో వినోద, ఈసీ సంజీవ్ పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BODHAN
E.P.NO.62 OF 2023
In
O.S.NO. 173 OF 2022
Between:
Bonthala Vijay Sagar Plaintiff/DHR
V/s
Koora Gangaiah Defendant/J.D.R.
To
KOORA GANGAIAH S/o. Koora Poshetty, aged 45 years, Occ: Business R/o. Presently residing at Door No.1-4-435, beside Radha Krishna Medical stores, Post: Bodhan, Dist. Nizamabad T.S.
That the plaintiff/DHR filed the above E.P.against you for recovery of amount. The above case is stand posted on 05-06-2024 for your appearance before the Junior civil judge court Bodhan.
Therefore you are hereby directed to appear before the above court on or before 05-06-2024 at 10.30 AM either personally or through pleader, if you fail to appear the matter will be heard exparte and decided on merits in your absence.
By Order of the Court.
Sd/- K.SUBBA RAO, Advocate
Bodhan, Cell:94400 04201.

చందూర్‌లో వర్షం

చందూర్, మే 16 : చందూర్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి, గురువారం సాయంత్రం వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న గ్రామస్తులకు ఉపశమనం లభించినట్లైంది.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BODHAN
E.P.NO.61 OF 2023
In
O.S.NO. 139 OF 2022
Between:
Dammala Jyothi Raj. Plaintiff/DHR
V/s
Koora Gangaiah Defendant/J.D.R.
To
KOORA GANGAIAH S/o. Koora Poshetty, aged 45 years, Occ: Business R/o. Presently residing at Door No.1-4-435, beside Radha Krishna Medical stores, Post: Bodhan, Dist. Nizamabad T.S.
That the plaintiff/DHR filed the above E.P.against you for recovery of amount. The above case is stand posted on 05-06-2024 for your appearance before the Junior civil judge court Bodhan.
Therefore you are hereby directed to appear before the above court on or before 05-06-2024 at 10.30 AM either personally or through pleader, if you fail to appear the matter will be heard exparte and decided on merits in your absence.
By Order of the Court.
Sd/- K.SUBBA RAO, Advocate
Bodhan, Cell:94400 04201.

వరికి బోనస్‌పై కాంగ్రెస్ దగా!

- హస్తం పార్టీ రైతువ్యతిరేక నిర్ణయాలపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం
- జిల్లాలో వెల్లువెత్తిన నిరసనలు

ఆర్మూర్ పట్టణంలోని నిజాంసాగర్ కెనాల్ కట్ట వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఖలీల్‌వాడి/ ఆర్మూర్ టౌన్/ బాల్కొండ, మే 16: అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. నిన్నమొన్నటి వరకు వరికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు కేవలం సన్నవడ్లకే ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు వారు కాంగ్రెస్ రైతువ్యతిరేక నిర్ణయాలపై జిల్లా వ్యాప్తంగా గురువారం నిరసనలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టగా.. జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నగర మేయర్ నీతూకిరణ్‌తో పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొన్నటి వరకు బోనస్ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మళ్లీ మాట మారి సన్న బియ్యానికే బోనస్ ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు నెలల తరబడి ఉంటున్నా.. ఎందుకుకొనుగోలు చేయడంలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గాండ్ల లింగం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు, తెలంగాణ శంకర్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని నిజాంసాగర్ కెనాల్ కట్టపై, బాల్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆర్మూర్‌లో నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్ మాట్లాడుతూ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తానని ఎన్నికల ముందు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకూ నెరవేరలేదని అన్నారు. తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరుణ, సుంకరి రవి, నవీన్, గుజ్జెటి పృథ్వీరాజ్, రంజిత్, అగ్గ క్రాంతి, శీను, గంగాధర్, మీరా శ్రవణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కల్లు దుకాణాలను తరలించాలి

చందూర్, మే 16: మండల కేంద్రంలో ఎక్కడబడితే అక్కడ కల్లు దుకాణాలను ఏర్పాటు చేయడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నిర్వాహకులకు కేటాయించిన స్థలంలోనే కల్లు దుకాణాలను నడపాలని తీర్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. తాము తీర్మానం చేసిన కాపీని బోధన్ ఎక్సైజ్ సీఐకి అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ అంబర్ సింగ్, వైస్ ఎంపీపీ దశగౌడ్, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, రాంరెడ్డి, అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలు, కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

'కేర్'లో ఫేర్‌వెల్ డే

ఖలీల్‌వాడి, మే 16 : జిల్లా కేంద్రంలోని న్యూఅంబేద్కర్ భవన్ ఆడిటోరియంలో కేర్ డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, చివరి సంవత్సరం విద్యార్థుల కోసం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, నరాల స్వప్న, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వైస్‌ప్రిన్సిపాల్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ప్రజా సమస్యలు పరిష్కరించండి

ఎడపల్లి, మే 16: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. నెహ్రూనగర్ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని మిషన్ భగీరథ ఏఈ గబ్బర్ సింగ్‌ను వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ ప్రశ్నించారు. కొందరు ఉపాధి హామీ కూలీల ఖాతాల్లో సగం డబ్బులే జమ అవుతున్నాయని, కూలీలకు హాజరు పట్టిక ఎందుకు నిర్వహిండం లేదని ఎంపీటీసీ బాబా ఏపీవో శ్రీవాణిని ప్రశ్నించారు. అనంతరం సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి మాట్లాడుతూ మంగళ్‌పాడ్ గ్రమంలోని కొత్త గోదామును సొసైటీకి అప్పగించాలని ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీవో శంకర్ నాయక్‌ను కోరారు. గ్రామస్తులు కొత్త గోదామును గ్రామ పంచాయతీకి అప్పగించాలని, దానికి బదులుగా పాత గోదామును వాడుకోవాలని గ్రామ పంచాయతీ ద్వారా లఖిత పూర్వకంగా ధరఖాస్తును ఎంపీపీకి అందజేశారు. సమావేశంలో ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

అక్రమ కోకా తొలగింపు

- ఆత్మహత్య చేసుకుంటానని బాధితుడు నగేశ్ ఆందోళన..

నవీపేట, మే 16: మండలంలోని జన్నేపల్లి చైరస్తాలో మాటు కాల్వపై అక్రమంగా వేసిన కోకాను గ్రామ కార్యదర్శి కవిత, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ పోలీస్ బందోబస్తు మధ్య గురువారం తొలగించారు. మాటు కాల్వపై అక్రమ నిర్మాణాలను తొలగించే వరకూ తన కోకాను తొలగించేది లేదని, తొలగిస్తే తాను ఆత్మహత్య చేసుకుంటానని అక్రమార్కుడు టర్పంటాయిల్ డబ్బాతో రెండు గంటల పాటు ఆందోళన చేశాడు. జన్నేపల్లి గ్రామానికి చెందిన నగేశ్ మాటు కాల్వ ఇరిగేషన్ స్థలంలో అక్రమంగా కోకాను వేశాడు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇరిగేష్ ఈఈ మహ్మద్ జానీ, డిప్యూటీ ఈఈ బాల్‌రాం బుధవారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు పంచాయతీ కార్యదర్శి, ఎస్సై యాదగిరిగౌడ్ సమక్షంలో పోలీసు బందోబస్తు మధ్య కోకాను తొలగించారు. మిగతా అక్రమ నిర్మాణాలను పూర్తి తొలగించాలని లేనిచో తాను ఆత్మహత్య చేసుకుంటానని నగేశ్ టర్పెంటాయిల్ డబ్బాను తీసుకువచ్చి ఆందోళన చేశాడు. కలెక్టర్‌కు నివేదిక పంపిస్తానని, అనంతనం చర్యలు తీసుకుంటామని ఏఈ శ్రీధర్ చెప్పడంతో ఆందోళన విరమించాడు. కార్యక్రమంలో ఏఎస్సై గఫర్, పదిమంది స్పెషల్ పోలీసులు ఉన్నారు.

కోకా వేసిన నగేశ్‌తో మాట్లాడుతున్న ఎస్సై యాదగిరిగౌడ్

నేటి నుంచి రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ

రెంజల్, మే 16: రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను శుక్రవారం నుంచి పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 166 బస్తాలు వచ్చాయని, 60 శాతం రాయితీపై రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. 30 కిలోల జీలుగ బస్తా ధర రూ.2,790 ఉండగా, రాయితీపై రూ.1,116 కు రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. దూపల్లి సహకార సంఘంలో 83 బస్తాలు, రెంజల్ సహకార సంఘం లో 83 బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు ఏఈవోల వద్ద పర్మిట్లు పొంది విత్తనాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

18 నుంచి కబడ్డీ వేసవి శిక్షణ శిబిరం

శిక్షణ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులు

ముప్కాల్, మే 16: స్థానిక గ్రామీణ క్రీడా ప్రాంగణం, చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానంలో గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో అండర్-16, అండర్-20 బాలుర ఎంపిక పోటీలు నిర్వహించామని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంద్యాల లింగయ్య, కే.గంగాధర్ పేర్కొన్నారు. 100కు పైగా క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనగా 50 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఈ నెల 18 నుంచి వచ్చేనెల 1వ తేదీ వరకు కబడ్డీ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు రాజ్‌కుమార్, మల్లేశ్‌గౌడ్, పీఈటీలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, యువజన సంఘం నాయకులు కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బోధన్ రూరల్, మే16: మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులను గురువారం డీఎల్పీవో సాయిబాబా పరిశీలించారు. డంపింగ్ యార్డు, పల్లెప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో ఎన్ని మొక్కలు ఉన్నాయని కార్యదర్శి బాలకృష్ణను అడిగి తెలుసుకున్నారు. అడిగిన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని చెప్పారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, GANGJYA NARESH S/o. Gangjya Gangadhar R/o. 1-21-73. Housing board colony, Armoor, Nizamabad. TS Change my new Name as REGULLA NARESH S/o. Regulla Gangadhar
NTZ-324920

CHANGE OF NAME
★I, BOMMERA SUJATHA (Old name) R/o.H.No.11-1-572, Chandra Shekar colony, Nizamabad. T.S., have Change my new Name as BOMMERA THARA BAI (New name) W/o. Satyanarayana
NTZ-324920

CHANGE OF NAME
★I, GANAPURAM MEENAKSHI W/o. Ganapuram Ravi, H.No.3-35, Ravutla, (M) Sirikonda, (D) Nzb. my minorson surname/Name changed GANPOOR RANDITHYA to GANAPURAM RANDITHYA
NTZ-324813

CHANGE OF NAME
★I, GANPOOR MEENAXI W/o. GANPOOR RAVI H.No.3-35, Ravutla, (M) Sirikonda, (D) Nzb. changed name/ Surname as GANAPURAM MEENAKSHI W/o. GANAPURAM RAVI
NTZ-324813

DOCUMENT LOST
I, SRI MANTHENA GANGARAM alias MANTHENNA SRINIVAS S/o.Lingaiah, R/o.H.No.7-66, Vill: Mentrajpally, Mdl: Dichpally, Dist. Nizamabad. I Lost my original Registration Sale Deed Document No: 4417/2009,Dt: 14-12-2009 while travelling from Dichpally to Rampur on my Motor Cycle if any one found please contact Cell:99852 35215

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు రూ. 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా డెంగీపై అవగాహన ర్యాలీలు
- ఘనంగా జాతీయ డెంగీ డే

ఖలీల్‌వాడి/బోధన్/భీమ్‌గల్/ముప్కాల్/ఆర్మూర్ టౌన్/నవీపేట/రెంజల్/సిరికొండ/ఇందల్వాయి/కోటగిరి/ధర్పల్లి, మే 16: జిల్లా వ్యాప్తంగా గురువారం జాతీయ డెంగీ నివారణ దినం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో గతేడాది కన్నా ఈసారి కేవలం 115 డెంగీ కేసులు నమోదైనట్లు తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి షేక్ సలీం, జిల్లా ఆరోగ్య విద్య బోధకుడు ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో పాన్‌గల్లీ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. బోధన్ డిప్యూటీ డీఎం హెచ్‌వో విద్య మాట్లాడుతూ నీరు నిల్వలేకుండా చూసుకోవాలని అన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. నీరు ఎక్కువగా నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి మున్సిపల్ అధికారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాన్‌గల్లీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ సమత, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. భీమ్‌గల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినట్లు వైద్యులు అజయ్ పవార్ తెలిపారు. ఏర్గట్లలో మండల వైద్యాధికారిణి ప్రసన్నప్రియ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మోండోరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగీ డే నిర్వహించారు. డాక్టర్ ప్రణవ, ఈవో రాజ్‌కుమార్, పోలీస్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్మూర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మామిడిపల్లిలో ర్యాలీ నిర్వహించినట్లు డాక్టర్ మానస తెలిపారు. నవీపేట మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వైద్యులు కావ్య, ప్రేమలత, సబ్ యునిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, హైల్త్ సూపర్‌వైజర్ కిషన్ పాల్గొన్నారు. రెంజల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వినయ్‌కుమార్, వైద్యాధికారిణి సహిస్తాఫిర్దోస్, సిబ్బంది పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని మాక్లూర్, కల్లడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కల్లడి, మాక్లూర్ పీహెచ్‌సీ వైద్యులు ప్రకాశ్‌కుమార్, వెంకటేశ్, హెచ్‌ఈవో ప్రవీణ్‌రెడ్డి, సీహెచ్‌వో ఆనంద్, పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో అనంత్‌రావు,సిబ్బంది రమేశ్, ఆయూష్ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందల్వాయిలో ఆరోగ్య విస్తరణాధికారి శంకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి కోటగిరి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పొతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి గోవర్ధన్, సూపర్‌వైజర్లు జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు. ధర్పల్లిలో మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. డెంగీ వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇన్‌చార్జి వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ వివరించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ మృతికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఆరోగ్య సూపర్‌వైజర్ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్

గోవిందుపల్లిలో క్రికెట్ టోర్నీ

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై

ధర్పల్లి, మే 16 : మండలంలోని గోవిందుపల్లి గ్రామంలో గోలెం పద్మభూషణ్ స్మారక జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్సై విక్రమ్ గురువారం ప్రారంభించారు. పలు మండలాల నుంచి వచ్చిన 32 జట్టు సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి, నిర్వాహకులు శ్రావణ్, నితిన్, అజయ్, శివ, క్రీడాకారులు పాల్గొన్నారు.

టూల్ కిట్లు, సర్టిఫికెట్ల అందజేత

డిచ్‌పల్లి, మే 16 : ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ శిక్షణ గురువారంతో ముగిసినట్లు డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి ధ్రువీకరణ పత్రాలు, టూల్ కిట్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా షాపు పెట్టుకునేవారికి బ్యాంకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నవీన్, రంజిత్, ఫరీదా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

కోటగిరి, మే 16: మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో ఎంపీపీ వల్లెపల్లి సునీత శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం గంటలో ముగిసింది. వివిధ శాఖల అధికారులు పాల్గొని వారి శాఖల నివేదికలను చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి హామీలు, ఆర్థిక లావాదేవీపై చర్చించలేదు. సమావేశంలో వైస్ ఎంపీపీ మర్కెల్ గంగాధర్‌పటేల్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం

వినాయకనగర్, మే 16: రాష్ట్రంలోని న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంపై నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు పెంచాలని, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు.

కొనసాగుతున్న బాల్‌బ్యాడ్మింటన్ శిక్షణ

బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న పీడీ శ్యామ్

మోర్తాడ్, మే16: తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 1 నుంచి జిల్లా యువజన, క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్‌బ్యాడ్మింటన్‌లో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈ శిక్షణ శిబిరంలో 20 మంది బాలురు, 10 మంది బాలికలు పాల్గొంటున్నారు. విద్యార్థులకు శారీరక వ్యాయామంతోపాటు ఆటలో మెలకువలను నేర్పిస్తున్నట్లు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధానకార్యదర్శి శ్యామ్ తెలిపారు. ఏటా తిమ్మాపూర్‌లో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఆటలో మెలకువలు నేర్చుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రానిస్తున్నారని తెలిపారు. శిక్షణ శిబిరం ఈనెలా ఖరు వరకు కొనసాగుతుందని తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ముప్కాల్, మే 16: మండల కేంద్రంలో గురువారం ఉదయం పోలీసులు కమ్యూనిటీ ప్రోగ్రామ్ నిర్వహించారు. గ్రామస్తులకు ఎస్సై భాస్కరాచారి మాట్లాడ